## మాది రైతు ప్రభుత్వం



2లో..

# బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

## ధరణి దొరల చట్టం.. భూభారతి పేదల చట్టం.



2లో..

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం, 17 మే-2025 balagamtv100@gmail.com పేజీలు-4


# మళ్ళీ వివాదంలో మంత్రి కొండా సురేఖ..

### ఆ వ్యాఖ్యలతో రేవంత్ కు షాక్!

హైదరాబాద్, మే 16 : తెలంగాణ మంత్రి కొండ సురేఖ మరొక కొత్త వివాదంలో పడ్డారు .తాజాగా ఆమె మంత్రుల పనితీరు గురించి సంచలన వ్యాఖ్యలు చేసి సీఎం రేవంత్ రెడ్డి షాక్ అయ్యేలా చేశారు. మంత్రులు ఎవరైనా పని చేయాలంటే, ఫైల్స్ క్లియర్ చేయాలంటే డబ్బులు తీసుకుంటారని కానీ తాను డబ్బులు తీసుకోనని వ్యాఖ్యలు చేశారు. డబ్బులు తీసుకోకుండా మంత్రులు ఏ పని చేయరు అంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. వరంగల్ లో ఒక కార్యక్రమంలో కొండా సురేఖ వ్యాఖ్యలు వరంగల్ లోని కృష్ణ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఐదు కోట్ల సిఎస్ఆర్ నిధులతో అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్మించ తలపెట్టిన నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. తన దగ్గరకు కొన్ని కంపెనీల ఫైల్స్ వస్తుంటాయని, అటవీ శాఖ మంత్రిని కావడంతో తన అనుమతుల కోసం ఎన్నో ఫైల్స్ వస్తాయని కొండా సురేఖ పేర్కొన్నారు. మంత్రులు డబ్బులు తీసుకుని ఫైల్స్ క్లియర్ చేస్తారని చెప్పిన కొండా సురేఖ మామూలుగా మంత్రులు డబ్బులు తీసుకుని ఫైల్స్ క్లియర్ చేస్తుంటారు కానీ తాను అలా చేయనని, సమాజసేవ చేయమని పేర్కొన్నారు. తనకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పానని, ఒక కంపెనీ వాళ్ళను స్కూల్ డెవలప్మెంట్ చేయమని చెప్పి కోరానని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటు రాజకీయ వర్గాలను చర్చకు కారణమవుతున్నాయి. తన వ్యాఖ్యలకే కట్టుబడి ఉన్నానన్న కొండా సురేఖ మంత్రి హోదాలో ఉండి మంత్రులు డబ్బులు తీసుకుని ఫైల్స్ క్లియర్ చేస్తారంటూ కొండా సురేఖ చేసిన



వ్యాఖ్యలు తలనొప్పిగా మారాయి. ఇక కొండా సురేఖ తాజాగా చేసిన వ్యాఖ్యలు వివాదం

# కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం..

- యూకేలోని ప్రముఖ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ సర్వీసెస్ కంపెనీ కేంద్రాన్ని ప్రారంభించాలని పిలుపు
- 30న ప్రారంభించనున్న కేటీఆర్

హైదరాబాద్, మే 16 : బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠా త్మక ఆహ్వానం అందింది. లండన్ కేంద్రంగా కార్యక లాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ ఆటోమొబైల్ ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పీడీఎస్-ఎల్) తమ నూతన పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించాల్సి ందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రపంచం లోనే అతిపెద్ద, విలువైన కారు బ్రాండ్ అయినా మైక్లారెన్,



ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి ప్రముఖ ఆటో దిగ్గజాలకు ఈ సంస్థ సేవలు అంది స్తున్నది. 15 ఏండ్లకు పైగా ఈ సంస్థ ఆటోమో టివ్ పరిశ్రమలో అనేక ఉత్పత్తులను, సేవలను అందిస్తూ వస్తున్నది. నూతన కేంద్రం ద్వారా ఆటోమో టివ్ డెవలప్ మెంట్, టెస్టింగ్ కార్యకలా పాలను మరింత విస్తరిం చను న్నట్టు పీడీఎస్ఎల్ సంస్థ తెలిపింది.

# లక్ష్మీనరసింహుడి క్షేత్రానికి ప్రపంచ సుందరీమణులు



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని గురువారం సాయంత్రం ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. స్వయంభువును దర్శించుకొని ఆలయ శిల్ప కళా సంపదను వీక్షించారు. టెంపుల్ సో బ్యూటి ఫుల్ అని కితాబునిచ్చారు.కరేబియన్ గ్రూప్ సుందరీమణులైన జాడా రామూన్, షుబ్రెయిన్ డ్యామ్స్, మైరా డెల్గాడో, నోయెమీ మల్నే, క్రిస్టీ గైరాండ్, తహ్జ బెన్నెట్, ఆరేలీ జోచిమ్, వలేరియా పెరెజ్, అన్నా లిస్ నాంటన్ కలిసి తెలుగు సంప్రదాయ రీతిలో లంగా ఓణి, చీర కట్టుతో సందడి చేశారు. కొండపైన వీవీఐపీ అతిథి గృహానికి చేరుకొని, అఖండ దీపారాధన పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.వివిధ సాంస్కృతిక కళాకారుల సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలుకుతుండగా బ్రహ్మోత్సవ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడే ఫొటో షూట్‌లో పాల్గొన్న సుందరీమణులు ఫోజులిచ్చారు. అనంతరం ధ్వజ స్తంభానికి మొక్కి అక్కడి నుంచి నేరుగా గర్భాలయంలోకి ప్రవేశించి స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. దర్శనానంతరం ఆలయ ముఖ మండపంలో ప్రధానార్చక బృందం చతుర్వేదాశీర్వచనం చేయగా ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, డీఈఓ దోర్బల భాస్కర్‌శర్మ కలిసి వారికి స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానాలయ ముఖ మండపంలోని ఉపాలయాలు, ఆళ్వారు పిల్లర్లు, ధ్వజస్తంభం, వివిధ రకాల ఆకృతులు, స్వామివారి ఆలయ విశిష్టత, స్థల పురాణాలను ఆలయ పారాయణికులు నల్లన్‌థీఘళ్ సీతారామాచార్యులు సుందరీమణులకు వివరించారు. దర్శనానంతరం మొదటి ప్రాకార మండపంలోని యాళీ పిల్లర్లు, అద్దాల మండపం, సప్తతల రాజగోపురం, కల్యాణ మండపాలతో, సింహాకార ఆకృతులను వీక్షిస్తూ మంత్రముగ్ధులయ్యారు.

ఆలయ నిర్మాణంలో చేపట్టిన పనులు, విశేషాలను వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు వారికి వివరించారు. లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భాగ్యం లభించడం అనందంగా ఉందన్న సంకేతాలను వారు ఇచ్చారు. అనంతరం పశ్చిమ సప్తతల రాజగోపురం గుండా మాఢవీధుల్లోకి రాగా అక్కడ నెమలి ఈకలతో సంప్రదాయ నృత్యాలు, కూచిపూడి, భరతనాట్యాలను చూస్తూ వారితో కలిపి నృత్యాలు చేశారు. ప్రపంచ సుందరీమణుల పర్యటనలో భాగంగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో మూడంచెల భారీ బందోబస్తును నిర్వహించారు. పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, జిల్లా, ఆలయ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# హరీష్‌తో కేటీఆర్ భేటీ..

హైదరాబాద్,మే 16: బీఆర్ ఎస్ సీనియర్ నేత హరీష్ రావుతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశ మయ్యారు. ఈరోజు (శుక్రవారం) కోకాపేటలోని హరీ ష్ నివాసంలో ఇరువురు నేత లు సుమారు రెండు గంటల పాటు రాజకీయాలపై చర్చిం చారు. పార్టీలో హరీష్‌రావు ప్రా ముఖ్యత తగ్గిందన్న ప్రచారం జోరుగా జరుగుతుం డటంతో దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలనే హరీష్ రావుతో కేటీఆర్ భేటీ అయినట్లు తెలుస్తోంది. మరోవైపు హరీష్‌రావు తండ్రి ఆరోగ్యం బాగోలేకపోవడంతో కేటీఆర్ పరామర్శకు వెళ్లారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.ఈ మధ్య కాలంలో హరీష్‌రావుకు బీఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత తగ్గించారంటూ తెలంగాణ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గత నెల 27న వరంగల్‌లో జరిగిన భారీ బహిరంగ సభకు కేటీఆర్ అన్నీ తానై వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పార్టీలో హరీష్‌రావుకు ప్రాధాన్యత తగ్గిందనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు హరీష్‌తో కేటీఆర్ సమావేశం అయినట్లు తెలుస్తోంది.



# మళ్లీ కోరలు చాస్తున్న కరోనా మహమ్మారి..

### ఆ దేశాల్లో హై అలర్ట్

న్యూఢిల్లీ- ఐదేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి ఇప్పుడు మళ్లీ కోరలు చాస్తోంది. ఆసియాలోని రెండు దేశాల్లో భారీగా కొవిడ్ కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఆరోగ్య శాఖ అధికారులు హై అలర్ట్ అయ్యారు.ఆసియా దేశాల్లో కరోనా కేసుల్లో భారీ పెరుగుదల నమోదైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. ముఖ్యంగా అధిక జనసాంద్రత కలిగిన హాంకాంగ్ , సింగపూర్ దేశాల్లో కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు వెల్లడించారు. హాంకాంగ్‌లో వైరస్ వ్యాప్తి అధికంగా ఉందని స్థానిక అధికారి ఒకరు హెచ్చరించారు. ఇటీవల శాంపిల్స్‌లో అనేకం పాజిటివ్‌గా తేలాయని తెలిపారు. ఈ ఏడాది ఈ స్థాయిలో కరోనా పాజిటివ్‌గా తేలడం ఇదే తొలిసారని అన్నారు. మే 3తో ముగిసిన వారంలో 31 కొవిడ్ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ ఏడాది ఇదే గరిష్ఠ సంఖ్య అని కూడా తెలిపారు. రెండేళ్ల నాటి కొవిడ్ ఇన్ఫెక్షన్ దశతో పోలిస్తే కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ పరీక్షల్లో వైరల్ లోడ్ పెరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు.అటు సింగపూర్ కూడా కొవిడ్ కేసుల పెరుగుదలతో అలర్ట్ అయింది. దాదాపు ఏడాది తర్వాత ఈ నెలలో కొవిడ్ కేసుల సంఖ్యపై సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ.. నివేదికను విడుదల చేసింది. మే 3వ తేదీ నాటికి అంచనా వేసిన కేసుల సంఖ్య కంటే 28 శాతం పెరిగి పాజిటివ్ కేసుల



సంఖ్య 14,200కు చేరుకున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య కూడా దాదాపు 30 శాతం పెరిగినట్లు సమాచారం. థాయ్‌లాండ్, చైనా దేశాల్లోనూ కొవిడ్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవు తున్నట్లు తెలుస్తోంది.జనాభాలో తగ్గుతున్న ఇమ్యూనిటీ కారణంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఉండొచ్చని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు. కేసుల పెరుగుదలతో ఆయా దేశాల అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రద్దీ ప్రాంతాలకు దూరంగా ఉండాలని, మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని సూచించారు.

# 600కు పైగా పాక్ డ్రోన్లను కూల్చేసిన భారత్..

న్యూఢిల్లీ: పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అమానుషంగా కాల్చిచంపడంతో అంతే వేగంగా ప్రతిగా భారత సాయుధ బలగాలు 'ఆపరేషన్ సిందూర్'తో పాక్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడులు జరిపింది. తొమ్మిది చోట్ల ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీంతో పాక్ లెక్కకు మిక్కిలిగా డ్రోన్లతో భారత మిలిటరీ స్థావరాలపై దాడులకు తెగబడింది. అయితే భారత్ ఈ దాడులను ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌తో సమర్థవంతంగా ఎదుర్కొని, పాక్ డ్రోన్లను ఎక్కడికక్కడే గాలిలోనే కూల్చేసింది. ఆర్మీ సమన్వయంతో భారతీయ వాయుసేన 600కు పైగా పాక్ డ్రోన్లను కూల్చేసింది.పాక్ డ్రోన్లను కూల్చివేయడానికి 1,000 గన్ సిస్టమ్‌లు, సుమారు 750 షార్ట్ అండ్ మీడియం రేంజ్ క్షిపణులను మోహరించినట్టు డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. సరిహద్దుల్లో దాడులను ఊహించిన ఇండియన్ మిలిటరీ ముందస్తుగా జాయింట్ ఎయిర్ డిఫెన్స్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇక్కడ్నుంచే డ్రోన్ దాడులను తిప్పికొట్టడం, కీలకమైన వ్యూహాత్మక ఎస్సెట్స్‌ను పరిరక్షించుకోవడం జరిగింది.

**వ్యూహాత్మకంగా వ్యవహరించిన భారత్..** భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరించి పాక్ బలగాలను బోల్తా కొట్టించింది. కంబాట్ డ్రోన్లను పోలిన డమ్మీ ఎయిర్‌క్రాఫ్ట్‌లను మిలటరీ మోహరించింది. దీంతో భారత్ ఫైటర్ జెట్లు తమ గగనతలంలోకి అడుగుపెట్టినట్టు అనుమా నించిన పాకిస్థాన్ తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేసింది. దీంతో





కీలకమైన మిలిటరీ ఎస్సెట్స్ లొకేషన్లను పాక్ బయట పెట్టినట్టయింది. వెంటనే ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ విరుచుకు పడింది. దీంతో అయోమయంలో చిక్కిన పాక్ బలగాలు భారత్ దాడులను తిప్పికొట్టలేక తోకముడి చాయి. ఈ ఆపరేషన్‌లో పాక్‌కు చెందిన 11 ఎయిర్‌బేస్‌లు బాగా దెబ్బతినట్టు భారత అధికారుల సమాచారం. అత్యంత వ్యూహాత్మకమైన భోలారి ఎయిర్‌బేస్‌లోని కీలక ఏడబ్ల్యు ఏసీఎస్ సిస్టమ్‌ను భారత్ ధ్వంసం చేసినట్టు పాకిస్థాన్ మాజీ ఎయిర్ మార్షల్ ఒకరు వెల్లడించారు. కాగా, భారత్ బలగాలు జరిపిన దాడి ట్రయిల్ మాత్రమేనని, సమయం వచ్చినప్పుడు పూర్తి సినిమా చూపిస్తామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. గుజరాత్‌లోని భుజ్ ఎయిర్ బేస్‌ను శుక్రవారం నాడు సందర్శించిన సందర్భంగా పాక్‌ను హెచ్చరించారు.

# ధరణి దొరల చట్టం..భూభారతి పేదల చట్టం.

- దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం
- భూ భారతి విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేదే లేదు
- అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తాం
- రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**

ధరణి దొరల చట్టం.. భూ భారతి పేదల చట్టంఅని, గత ప్రభుత్వంలో తాళిని తాకట్టుపెట్టి భూ సమస్యల పరిష్కారం కోసం తిరిగా రని అయినాపరిష్కారం కాలేదని,పేదల కలల ను నెరవేర్చడం కోసం కొన్ని వేల మంది మేధావులతో ఏర్పాటు చేసుకున్న చట్టం భూ భారతి చట్టమని, భూసమస్యలన్నీ భూభారతిలో పరిష్కారం అవుతాయని,అంబేద్కర్ జన్మదినంపురస్కరించుకొని ఈ భూ భారతి చట్టం తెచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో భూ భారతి చట్టం-2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝ, ప్రభుత్వవిప్ఆది శ్రీనివాస్‌లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూగత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేసిందని అన్నారు.భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు.పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదని అన్నారు. రిజిస్ట్రేషన్ లో సరిహద్దులలో పాటు సర్వేయర్ కొలతలతో ప్లాన్ జాతచేయడం జరుగుతుందని,కొలతలను మీ పాసు బుకులో ప్రింట్ చేస్తాము అని,జూన్ 2 వరకు లైసెన్స్ సర్వేర్లను ఎంపిక చేస్తున్నామని అన్నారు.ప్రతి గ్రామానికి విఆర్ఎ, విఆర్ఓ లు ఉండేవారు, ఆనాటి దొర వారి రాత్రి నిర్ణయాలకు గ్రామాలకు అధికారి లేకుండా పోయారని అన్నారు.జూన్ 2నాడు ముఖ్యమంత్రి చేతుల మీద భూ సమస్యలు పరిష్కారం జరిగే వాటిలో రుద్రంగి గ్రామం ఉంటుందని, ఆగస్టు 15 నాటికి భూమి సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని అన్నారు.మీ నియోజకవర్గం అభివృద్ధి కోసం మీ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తహతహలాడుతుండు అని అన్నారు.ఏ అధికారి కూడా ఈ భూ భారతి విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకుండే లేదని హెచ్చరించారు.అసైన్డ్ భూములకు కూడా హక్కులు కల్పిస్తామని, పేదలకు భూములు పంచాలని ఆలోచన తమ ప్రజా ప్రభుత్వానిది అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాల కతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు.భూ హక్కుల ఉన్న రైతులకు న్యాయం జరిగేలా తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు 5 అంచెల వ్యవస్థ ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులందరికీ త్వరలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు.రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూ సమస్యల రైతులు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు, భూమి భూ దార్ కార్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రజలకు భూహక్కులపై భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములపై ఎటువంటి సమాచారం ఉన్న అధికారులకు తెలియజేయాలని, అక్రమార్కుల నుంచి వాటిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాల కోసం వినియోగిస్తామని మంత్రి తెలిపారు.రాబోయే 2,3 రోజులలో వేములవాడ నుంచి ముంబై ప్రత్యేక ఏసీ బస్సు వేస్తామని మంత్రి తెలిపారు. రుద్రంగి బస్ స్టాండ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కమాట్లాడుతూ భూ పోరాటాల చరిత్ర కలిగిన రుద్రంగి మండల కేంద్రంలో జరుగుతున్న భూ భారతి అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సాగు చేసుకునే భూములకు పట్టాలు లేని కారణంగా గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన ధరణి చట్టం వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయని అన్నారు. గతంలో ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టు వెళ్లాల్సిన ఉండేదని, నేడు భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు.మహిళా సంఘాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని,స్కూల్ యూనిఫాం దగ్గర నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు, రైస్ మిల్లుల ఏర్పాటు, ఇందిరా మహిళ క్యాంటీన్, వివిధ రకాల వ్యాపార యూనిట్ల స్థాపనకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన తమ చేతిలో లేదని ఆనాడు పరిష్కరించ లేకపోయామని, ఏ సమస్య పరిష్కారం ఉన్న కోర్టుకు వెళ్లాలని కాలయాపన చేసేవారని, నేడు తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు భూ భారతి చట్టం ప్రవేశపెట్టి భూ సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. రుద్రంగి భీమారం మండలాల్లో రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, వేములవాడ నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని నిర్మించాలని మంత్రి దృష్టికి విప్ తీసుకెళ్లారు. వేములవాడ నియో జకవర్గానికి అదనంగా వెయ్యి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలని కోరగా అదనంగా 1750 ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మిడ్ మానేరు భూ నిర్వాసితులకు మన హయాంలో 4656 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంటి జాగా లేని పేదలకు కూడా ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్‌సంజయ్‌కుమార్ మాట్లాడుతూ వేములవాడ ఎమ్మెల్యే తో తనకు చాలా కాలం నుంచి సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సీఎం, మంత్రులు తోటే శాసనసభ్యులతో మిత్రుడిగా మెలుగుతూ వేములవాడ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మన సిరిసిల్ల జిల్లాలో రుద్రంగి మండలం పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సరస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ అధికారి నేతృత్వంలో 3 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో ప్రజల దగ్గరి నుంచి భూ సమస్యలపై ఇప్పటి వరకు 1027 దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. అనంతరం రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూ భారతి హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులు నుండి స్వీకరిస్తున్న భూ సమస్యల దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రినీ కోరారు. రుద్రంగి గ్రామంలో మంజూరు చేసిన 243 ఇందిరమ్మ ఇండ్ల కు గాను ఈ రోజు 30 ఇండ్లనిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్లు చెలుకల తిరుపతి, రోండి రాజు, కచ్చుకాయల ఎల్లయ్య, పంద్ర నారాయణ, ఎం వినోద్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,వేములవాడ ఇన్చార్జి ఆర్డీవో రాధాబాయి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ వెంకట రమణయ్య, హౌసింగ్ పీడీ శంకర్, డీఆర్డీఓ శేషాద్రి, ఇందిరమ్మ ఇండ్ల మండల ప్రత్యేక అధికారి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసిల్దార్ శ్రీ లత, ఎంపీడీఓ నటరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు పై తప్పుడు వార్తలను తిప్పి కొట్టాలి

- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి..
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి



**బలగంటీవీ,రాజన్న సిరిసిల్ల:**

భారీ స్థాయిలో వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని,పత్రికలలో వచ్చే నెగటివ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యు లు ఉత్తమ్ కు మార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రుద్రంగి జి.పి.కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని,జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16లక్షల 67వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులవిచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్దంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్‌గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు.పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7లక్షల70వేల 477 మంది రైతుల నుంచి49.53లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతుధర కింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే15 నాటికి2022-23 రబీసీజన్‌లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలుచేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు.ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారీ వసంత లక్ష్మి పాల్గొన్నారు.

## మాది రైతు ప్రభుత్వం



**మంత్రి పొన్నం ప్రభాకర్**

**బలగంటీవీ, వేములవాడ:** తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు ,దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ అర్బన్ మండల కార్యాలయం నుండి సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొను గోలు పై మంత్రులు , సిఎస్ ,జిల్లాల కలెక్టర్లు ,ఇతర అధికారులతో జరుగు తున్న వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం లో మంత్రిపొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఅధిక తూకం లేకుండా,ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పేమెంట్ ఆల స్యం లేకుండా వెంటవెంటనే పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రైతులకు ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీనెంబర్‌కి పిర్యాదు చేయాలని,రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకో వద్దని అన్నారు.ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. పంట ఎండిపోయింది అనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా ,నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకు న్నామని అన్నారు.

## రాజన్న ఆలయం అభివృద్ధి చూసి ఓర్వలేక బంద్

- బంద్‌తో వేములవాడ అభివృద్ధి అడ్డుకుంటారా
- “అది”ని విమర్శిస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్లమెంటు కోకన్వీనర్ చక్రధర్‌రెడ్డి



**బలగం టీవీ, సిరిసిల్ల:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి నీ చూసి ఓర్వలేక బిఆర్ ఎస్,బీజేపీ లు కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి అన్నారు. ముస్తా బాద్ లో మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ అధికారం లో ఉండగా రాజన్న ఆలయాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాదికి వంద కోట్లు ఇస్తామన్న కేసీఆర్ ఇక్కడి నిధులను కామారెడ్డి కి తరలించుకు పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేములవాడ అభివృద్ధి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చిత్త శుద్ధితో కృషి చేస్తుండగా బిఆర్ ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నా రని అన్నారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు రూ.70 కోట్లు మంజూరు చేశారన్నారు. వేములవాడ ప్రజలను, వ్యాపారు లను తప్పుతోవా పట్టిస్తూ బీజేపీ బిఆర్ ఎస్ రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. శృంగేరి పీఠం పండితులతో, ఆగమ శాస్త్రం ప్రకారం రాజన్న అలయం అభివృద్ధి చేస్తుంటే ప్రజల్లో అది శ్రీనివాస్ మంచి పేరు రావడం జీర్ణించుకోలేని నాయకులు, ఉనికి కోసం ప్రజలను తప్పురోవ పట్టిస్తున్నారని, ఇలాంటి వారిని దేవుడు కూడా క్షమించదని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మెరుగు యాదగిరి గౌడ్, మాజీ ఏఎం సి చైర్మన్ అంజన్ రావు, మాజీ సర్పంచ్లు ఫోరం కన్వీనర్ కాలకొండ కిషన్ రావు, కణమేని శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు





**బలగం టీవీ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రుల పర్యటన సందర్భంగా ముందస్తుగా బిఆర్ఎస్ నాయకుడు జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధునుపోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినారు. అరెస్టు విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురభి నవీన్ రావు , కేటీఆర్ సేన మండల అధ్యక్షులు భాస్కర్‌గౌడ్ , గుండు ప్రేమ్‌కుమార్ మద్దతు తెలిపారు.

# తీవ్రవాదులు అరెస్ట్.. ఆయుధాలు సీజ్



శ్రీనగర్, మే 16: జమ్మూ కాశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు శుక్రవారం అరెస్ట్ చేశాయి. వీరికి నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలున్నాయని తెలిపాయి. వీరి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకుని.. సీజ్ చేసినట్లు వివరించాయి. ఈ ప్రాంతంలో వీళ్లు ఉగ్రవాద చర్యలకు పాల్పడడమే కాకుండా.. స్థానికులను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు ప్రోత్సహిస్తున్నారని చెప్పాయి. ఈ ముగ్గురు ముజామిల్ అహ్మద్, ఇషాక్ పండిట్, మున్నీర్ అహ్మద్‌గా గుర్తించామన్నారు. వీరిని మగమ్‌లో అరెస్ట్ చేశామన్నారు. లష్కరే తోయిబా సంస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న అబిద్ ఖయ్యూమ్ లోన్‌తో నేరుగా సంప్రదింపులు జరిపేంత చనువు వీరికి ఉందని పేర్కొన్నాయి. 2020లో అబిద్ ఖయ్యూమ్ లోన్.. పాకిస్థాన్ పారిపోయి.. లష్కరే తోయిబాలో చేరాడని వివరించాయి. ఇతరు పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తూ.. బద్గాం జిల్లాలోని ప్రజలను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు సన్నాహకాలు చేపడుతున్నాడని తెలిపాయి. అతడి ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో ఈ ముగ్గురు పని చేస్తున్నారని భద్రతా దళాలు వివరించాయి. అయితే వీరిని విచారిస్తున్నామని భద్రతా దళాలు తెలిపాయి. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. ఈ ఘటనకు పాకిస్థాన్‌దే బాధ్యత అనేందుకు భారత్ సాక్ష్యాలను సేకరించింది. వీటిని ప్రపంచం ముందు ఉంచింది. అంతేకాదు.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ సైతం కీలక నిర్ణయాలు చేపట్టింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొం ది. అలాంటి వేళ.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను దాడి చేసి.. 100 మందికిపైగా ఉగ్రవాదు లను భారత సైన్యం హతమార్చింది. ఈ చర్యకు ఆపరేషన్ సిం దూర్ అని భారత్ పేరు పెట్టింది. దీంతో పాక్ సైతం.. తన దేశ సరిహద్దులకు అనుకున్ని ఉన్న భారత్‌లోని పలు రాష్ట్రాలపైకి డ్రోనులు, క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడులను భారత్ తిప్పి కొట్టింది. అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నాయి. అయితే పహల్గాం ఉగ్రదాడి అనంతరం జమ్మూ కాశ్మీర్‌లోని అన్ని జిల్లాల్లో భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నాయి. ఆ క్రమంలో పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. అలాగే పలువురు ఉగ్రవాదులను భద్ర తా బలగాలు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న సంగతి తెలిసిందే.

## మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై దర్యాప్తు చేయించగలరా..

### సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాలు



మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా.. ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందేనని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఎట్టకేలకు కొన్ని నిజాలు మాట్లాడినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమీషన్ సర్కార్ నడిపిస్తోందని ఆయన ఆరోపించారు. దురదృష్ట వశాత్తూ ఇది బహిరంగంగా రహస్యంగానే ఉందని వ్యాఖ్యానిం చారు. ఈ 30 శాతం కమీషన్ ప్రభుత్వంలో కమీషన్లు లేనిదే మంత్రులు ఏ ఫైల్ మీద సంతకం పెట్టడం లేదని మంత్రి కొండా సురేఖ బహిరంగంగానే చెప్పారని కేటీఆర్ అన్నారు. సచివాలయం ముందే కాంట్రాక్టర్లు ధర్నాకు దిగడం ఈ అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేస్తుందని చెప్పారు. మంత్రి కొండా సురేఖ తెగించి కమీషన్లు తీసుకుంటున్న మంత్రుల పేర్లను బయటపెట్టాలనికోరారు. మంత్రి కొండా సురేఖ చేసిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తునకు ఆదేశించగలరా అని రేవంత్ రెడ్డి, రాహుల్‌గాంధీని ప్రశ్నించారు.

## పాక్ జల ఒప్పందంపై.. ఒమర్, ముఫ్తీ మధ్య ట్వీట్స్ వార్



శ్రీనగర్: జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, మాజీ సీఎం, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఒకరికొకరు విమర్శించుకున్నారు పాకిస్థాన్‌తో జలాల ఒప్పందం గురించి వారిద్దరి మధ్య ట్వీట్ల వార్ జరిగింది. ఉత్తర కశ్మీర్‌లోని వులార్ సరస్సు పునరుద్ధరణకు 1987లో తుల్బుల్ నావిగేషన్ ప్రాజెక్ట్‌ను నాటి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. అయితే సింధు జలాల ఒప్పదం ఉల్లంఘనగా పేర్కొంటూ పాకిస్థాన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో 2007లో ఈ ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయి.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఆగిపోయిన తుల్బుల్ నావిగేషన్ ప్రాజెక్ట్‌ను మనం తిరిగి ప్రారంభించగలమా? అని సీఎం ఒమర్ అబ్దుల్లా శుక్రవారం ట్వీట్ చేశారు. జీలం నావిగేషన్‌తో పాటు విద్యుత్ ఉత్పత్తిని కూడా ఈ ప్రాజెక్ట్ పెంచుతుందని అందులో పేర్కొన్నారు.మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలను అవలంబిస్తున్నదని మెహబూబా ముఫ్తీ మండిపడ్డారు. దీనికి స్పందించిన ఒమర్ అబ్దుల్లా.. చౌకబారు ప్రచారం కోసం, సరిహద్దు అవతల ఉన్న కొందరిని సంతోషపెట్టేందుకు ముఫ్తీ చేస్తున్న గుడ్డి కోరిక ప్రయత్నమని ఆరోపించారు. అయితే ఎవరి ప్రసన్నం కోసం ఎవరు ప్రయత్నిస్తున్నారో అన్నది కాలం చెబుతుందంటూ ముఫ్తీ కౌంటర్ ట్వీట్ చేశారు.

## శాంతి కోసం భారత్‌తో చర్చలకు సిద్ధం : పాకిస్థాన్ ప్రధాని



ఇస్లామాబాద్: పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌తో చర్చలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. శాంతి స్థాపన కోసం భారత్‌తో చర్చలు నిర్వహిస్తామన్నారు. ఆ దేశంలోని పంజాబ్ ప్రావిన్సులో ఉన్న కమ్రా ఎయిర్ బేస్‌ను విజిట్ చేసిన తర్వాత ఆయన మాట్లాడారు. అక్కడ ఉన్న సైనికులు, మిలిటరీ ఆఫీసర్లను ఆయన కలిశారు. శాంతి స్థాపన కోసం పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే శాంతి చర్చల కోసం కశ్మీర్ సమస్యను షరుతుగా పెట్టారాయన.కానీ భారత్ మాత్రం పాకిస్థాన్ షరతును తిరస్కరిస్తూనే ఉన్నది. జమ్మూకశ్మీర్, లడాఖ్‌లు తమ భూభాగాలని చెబుతూనే ఉన్నది. పాక్ ప్రధాని షెహబాజ్ పర్యటన సమయంలో.. ఆయనతో పాటు డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్, రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, ఎయిర్ చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్దు ఉన్నారు.ఇండియా, పాకిస్థాన్ మధ్య మే 10వ తేదీన కాల్పుల విమరణ ఒప్పందం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మే 6వ తేదీ రాత్రి ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయిన ఘటనకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించారు. కమ్రా బేస్ కన్నా ముందు సియాల్ కోట్‌లో ఉన్న పస్రూర్ కంటోన్మెంట్‌ను కూడా పాక్ ప్రధాని విజిట్ చేశారు.

## 8వ సారి నీరవ్ మోదీకి బెయిల్ తిరస్కరణ



లండన్: పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రుణాలు ఎగవేసిన కేసులో .. డైమండ్ వ్యాపారి నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైలులో జైలుశిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే. అయితే లండన్ హైకోర్టు 8వ సారి నీరవ్ మోదీ బెయిల్ దరఖాస్తును తిరస్కరించింది. పంజాబ్ బ్యాంకుకు 13 వేల కోట్ల రుణం ఎగవేసిన కేసులో నీరవ్ మోదీ జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. ఇదే కేసులో మోహుల్ చోక్సీ కూడా దోషిగా ఉన్నాడు. లండన్‌లోని కింగ్స్ బీచ్ డివిజన్ కోర్టు బెయిల్‌ను తిరస్కరించింది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ అడ్వకేట్‌తో పాటు సీబీఐ ఈ కేసులో నీరవ్ మోదీకి వ్యతిరేకంగా వాదించారు.నీరవ్ మోదీపై మూడు కేసులు ఉన్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సీబీఐ రిపోర్టుతో పాటు మనీల్యాండరింగ్ ఆరోపణలపై ఈడీ కేసు, సాక్ష్యు లపై వత్తడి తీసుకువస్తున్న దాఖలైన సీబీఐ కేసులు ఉన్నాయి. 2019, మార్చి 19వ తేదీన అప్పగింత వారెంట్ కింద అతన్ని అరెస్టు చేశారు. 2021, ఏప్రిల్‌లో అతన్ని భారత్‌కు అప్పగించాలని ఆ నాటి యూకే హెూంమంత్రి ప్రీతి పటేల్ ఆదేశించారు. కానీ లండన్ సుప్రీంకోర్టులో అతను న్యాయ పోరాటం చేస్తున్నారు.

## అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులపై ఎందుకు లేదు..

### సీఎం రేవంత్ రెడ్డిపై గెల్లు ధ్వజం



హైదరాబాద్ మే16 : సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఇంజనీరింగ్ చదువును ఉచితం చేస్తామని, ప్రతి విద్యార్థికి ఐదు లక్షలు ఇస్తామని, ప్రభుత్వమే ఫీజులు భరిస్తుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ విద్యా శాఖను తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ఫీజుల నియంత్రణపై ఇప్పటివరకు ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చే రెండేండ్ల వరకు ఇంజినీరింగ్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులు పెంచవద్దని అన్నారు. ఈ మేరకు తీసుకుంటున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోయిందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇది ఇప్పట్లో కోలుకునే పరిస్థితి లేదని ఆయన మండిపడ్డారు. గత ఎన్నికల ముందు రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నీ సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిగా విస్మరించాడని ఆగ్రహించారు. తాము అధికారంలోకి వస్తే.. ఇంజినీరింగ్ విద్యను ఉచితం చేస్తామని, ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల ప్రభుత్వం ఇస్తుందని, ప్రభుత్వమే ట్యూషన్ ఫీజులు భరిస్తుందంటూ ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలైనా.. విద్యా శాఖ మంత్రిగా.. సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నా.. ఇంత వరకు ఆ శాఖ బాగోగులపైనా.. ట్యూషన్ ఫీజుల నియంత్రణపైనా ఇప్పటి వరకు ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహించలేదని మండిపడ్డారు.

## సమాజ సేవలో ఆదర్శ క్లబ్

బలగం టీవీ,తంగళ్ళపల్లి



సమాజ సేవలో ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు,యువత ముందుండాలని రిటైర్డ్ ఆర్ అండ్ బి అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్‌గౌడ్‌అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ యూత్ క్లబ్ నూతన పాల కవర్గ అభినందన సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆర్అండ్ బి అదనపు కార్యదర్శి తుమ్మ రామస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నరసింగం గౌడ్, మాజీ ఎంపీపీ పడిగల మానస లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో దాదాపు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ ఆదర్శ యూత్ క్లబ్ గ్రామానికి కాకుండా మండలానికి ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో సమాజ సేవలో పాటు వైద్య శిబిరాలను, రక్త దాన శిబిరాలను ఏర్పా టు చేయడమే కాకుండా, వృద్ధులకు కంటి వైద్య పరీక్షలను కూడా చేయించారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలక వర్గం అధ్యక్షులు బాలసాని పరశురాములు గౌడ్, ఉపాధ్యక్షులు సుద్దాల కరుణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోర శ్రీకాంత్, కోశాధి కారి కోడం శ్రీధర్, సహాయ కార్యదర్శి అడ్డగట్ల ప్రవీణ్, సాంస్కృతిక కార్యదర్శి జిందం సంతోష్ లను శాలువాతో ఘనంగా సత్కరిం చారు. అనంతరం నూతన పాలకవర్గం ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గజబింకర్ రాజన్న, కాంగ్రెస్ సేవాలాల్ జిల్లా అధ్యక్షులు మోర రాజు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పూర్మాని లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ అధ్యక్షులు ఇటుకల మహేందర్, ఎడమల బాల్రెడ్డి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కుప్పకూలిందని..కాంగ్రెస్ పదేపదే తప్పుడు ప్రచారం

### సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్ సవాల్



హైదరాబాద్, మే 16 : కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తాజాగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) తన నివేదికలో సూ చించినట్టుగా 7వ బ్లాక్‌ను తిరిగి నిర్మించి ప్రాజెక్టును వినియోగం లోకి తీసుకురావాలని డిమాం డ్ చేశారు. ఆ పని తొందరగా చేయాలని సూచించారు. రాజకీయాలు ముఖ్యమా? రైతుల ప్రయోజనాలు ముఖ్యమా? అని నిలదీశారు. ఈ సంవత్సరం ఎస్సారెస్పీలో నీళ్లు లేక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. కాలం కానప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు వరప్రదాయని అని చెప్పారు. హైదరాబాద్‌లో గురు వారం హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజలకు అన్నీ తెలుసని, అన్నింటినీ గమనిస్తుంటారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి అని మంత్రి అంటుండగా, లక్షా యాభైవేల కోట్ల అవినీతి అని మరో మంత్రి చెప్తున్నారని,కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.94 వేల కోట్లేనని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో 20 లక్షల ఎకరాల్లో పంట 'కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదని ఓ మంత్రి అన్నారు. కానీ, నిన్న సీఎం రేవంత్‌రెడ్డి 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారని చెప్పారు. నిండు శాసనసభలో సాగునీటి రంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. అందులో కాళేశ్వరం ప్రాజెక్టులో కొత్త ఆయకట్టు, స్థిరీకరణ కింద 20 లక్షల ఎకరాల్లో పంట పండిందని పేర్కొన్నారు. కాళేశ్వ రం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజీలు, 98 కిలోమీటర్ల పేసర్ మేన్స్, 203 కిలోమీటర్ల టన్నెల్, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 16 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు.. ఇలా కాళేశ్వరం అంటే మెగా ప్రాజెక్టు. ఇందులో వందల కంపోనెంట్స్ ఉన్నా యి. అందులో ఒక కంపోనెంట్ మేడిగడ్డ. ఆ మేడిగడ్డలోని 7వ బ్లాక్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయాయి' అని హరీశ్‌రావు వివరించారు.

## మళ్ళీ వివాదంలో మంత్రి కొండా సురేఖ..

(మొదటి పేజీ తరువాయి)..

కావడంతో దీనిపైన ఆమె స్పందించారు. నేను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని దాని వరంగల్ లో చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలని పేర్కొన్నారు.. గత ప్రభుత్వంలోని మంత్రులు ప్రతి ఫైలు క్లియర్ చేయడం కోసం ఎన్ని డబ్బులు తీసుకున్నారో వారందరికీ తెలుసని కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారు . కావాలని చేస్తున్న కుట్ర తన వ్యాఖ్యలను కొందరు కావాలని వక్రీకరిస్తున్నారని, నేను మాట్లాడిన దాంట్లో ముందు వెనుకను కట్ చేసి చిన్న చిన్న క్లిప్పులు చేసి ట్రోల్ చేస్తున్నారని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మా క్యాబినెట్ మంత్రుల మధ్య గొడవలు పెట్టాలని కొందరు కావాలని కుట్ర చేస్తున్నారని, పనిచేస్తున్న మంత్రుల పైన తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోమని కొండా సురేఖ హెచ్చరించారు. వారికి సవాల్ విసిరిన కొండా సురేఖ గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని , ఒక్కో మెట్టు ఎక్కి మంత్రిని అయ్యారని పేర్కొన్న కొండా సురేఖ తన పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిని వదిలిపెట్టనని హెచ్చరించారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఫైల్స్ క్లియర్ చేయటానికి జరిగింది , మంత్రులు చేసింది అదేనని పేర్కొన్న కొండా సురేఖ దీనిపైన బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా.. ఎక్కడికి వస్తారు రండి అంటూ సవాల్ విసిరారు.

## చైనా వైమానిక రక్షణ వ్యవస్థను.. జామ్ చేసిన భారత వాయుసేన



న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత రక్షణ దళం మరో ఘనత సాధించింది. సరిహద్దులో, నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం విజయవంతంగా స్తంభింపజేసింది. దీంతో కేవలం 23 నిమిషాల్లోనే పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) లోని 9 ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని బుధవారం తెలిపింది.కాగా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు ఎలా విజయవంతమయ్యాయో అన్నది భారత్ వివరించింది. పాకిస్థాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు వాటిని గుర్తించడంలో ఎందుకు ఘోరంగా విఫలమయ్యాయో అన్నది విశ్లేషించింది. చైనా తయారీ రక్షణ పరికరాలను భారత వాయుసేన సమర్థవంతంగా జామ్ చేసిందని తెలిపింది. 'పాకిస్థాన్‌లో ఏర్పాటు చేసిన చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను భారత వైమానిక దళం జామ్ చేసింది. కేవలం 23 నిమిషాల్లోనే మిషన్‌ను పూర్తి చేసింది. భారత్ సాంకేతిక ఆధిపత్యానికి ఇది నిదర్శనం' అని పేర్కొంది.మరోవైపు భారత సాయుధ దళాలు ఉపయోగించిన వంద శాతం 'మేడ్ ఇన్ ఇండియా' వైమానిక రక్షణ వ్యవస్థ అసాధారణంగా పనిచేసిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణులు, టర్కీకి చెందిన 'యిహా' యూఏవీలు, డ్రోన్లు, పాకిస్థాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి రాకెట్లు, క్వాడ్‌కాప్టర్లు, వాణిజ్య డ్రోన్‌లను భారత వైమానిక రక్షణ వ్యవస్థలు ఎలా అడ్డగించి ధ్వంసం చేశాయో అన్నది భారత్ వివరించింది. దీంతో భారత సైనిక స్థావరాలకు ఎలాంటి నష్టం జరుగకుండా నివారించినట్లు వెల్లడించింది.




## 'ది ప్యారడైజ్' సెన్సేషన్.. ఓటిటి, ఆడియో కలిపి రికార్డు బిజినెస్


నాచురల్ స్టార్ నాని ఇపుడు ఏ రేంజ్ ఫామ్‌ని మైంటైన్ చేస్తున్న సంగతి తెలిసిందే. లేటెస్ట్ హిట్ 3 తో భారీ హిట్ అందుకున్న నాని ఇపుడు ది ప్యారడైజ్ తో సెన్సేషన్ ని సెట్ చేసేందుకు సిద్ధం చేస్తున్నాడు. దర్శకుడు శైలేష్ కొలనుతో ప్లాన్ చేసిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ ఆల్రెడీ భారీ అంచనాలు సెట్ చేసుకున్న సినిమా ఆడియో ఒక దానికే 18 కోట్లు జరుపుకున్నట్టుగా టాక్ వచ్చింది.మరి ఇది కాకుండా ఓటిటి డీల్ కూడా కలిపి సుమారు 80 కోట్ల బిజినెస్ ని ది ప్యారడై జ్ నమోదు చేసినట్టుగా తెలుస్తుంది. ఇలా ఇంకా షూటింగ్ మొదలు కూడా పెట్టుకోని ఈ సినిమా ఈ రేంజ్ బిజినెస్ చేయడం అనేది నాని స్టామినా అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎస్ ఎల్ వి సిని మాస్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. అలాగే పాన్ వరల్డ్ భాషల్లో ఈ చిత్రం విడుదల కాబోతుంది.

## ఆ ఇంటి కోడలుగా శ్రీలీల..అతనితో పెళ్లి ఫిక్స్..?



హీరోయిన్ శ్రీలీల క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు.సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో పెళ్లి సంద సినిమాతో శ్రీలీల హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది.పెళ్లి సంద సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది.ఇక అప్పటి నుంచి , ఇప్పటి వరకు ఈ భామ వెనుతిరిగి చూడాల్సిన పని లేకుండా పోయింది. శ్రీలీల హీరో రవితేజతో జోడీగా ధమాకా సినిమాలో నటించింది.ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. దీంతో శ్రీలీలకు వరుస ఆఫర్లు వెలువెత్తాయి. ఈ క్రమంలోనే స్కంద, భగవంత్ కేసరి,గుంటూరు కారం, ఎక్స్‌ట్రా-ఆర్డినరీ మ్యాన్ వంటి సినిమాల్లో శ్రీలీల నటించింది. పవన్ కల్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' , విజయ్ దేవరకొండ కొత్త సినిమాలో కూడా ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల..తెలుగులో బిజీ హీరోయిన్‌గా మారింది. ఇదే సమయంలో తమిళంలో కూడా తన సత్తా చాటుతోంది ఈ అమ్మడు. ఇక ఈ ఏడాదే అమ్మడు బాలీవుడ్‌లో అడుగుపెట్టడానికి రెడీ అవుతోంది.స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం ఖాన్ ప్రస్తుతం 'దిలర్' మూవీ చేస్తున్నాడు. ఇందులో శ్రీలీలని హీరోయిన్‌గా తీసుకున్నారు. బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఓ సినిమా చేస్తోంది. ఇటీవలే ఈ సినిమా టీజర్ విడుదలైంది. ఈ టీజర్‌లో కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల లిప్ లాక్ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది.ఈ రెండు సినిమాలు హిట్ అయితే శ్రీలీల పంట పండినట్లే.ఇదే సమయంలో శ్రీలీల వ్యక్తిగత వ్యవహారంతో కూడా వార్తల్లో నిలుస్తోంది. శ్రీలీల బాలీవుడ్ యంగ్ హీరోతో రిలేషన్‌లో ఉందంటూ ప్రచారం జరుగుతోంది. శ్రీలీల,కార్తీక్ ఆర్యన్ ఇద్దరు ప్రస్తుతం ఓ సినిమాలో నటిస్తున్నారు. దీంతో వీరిద్దరు ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. శ్రీలీల కూడా ఇటీవల ముంబైలోనే ఎక్కువ దర్శనం ఇస్తుంది. కార్తీక్ ఆర్యన్ ఇంట్లో జరిగిన ఫంక్షన్‌లో కూడా శ్రీలీల తళుక్కున మెరిసింది. దీంతో వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సరిగ్గా ఈ సమయంలోనే కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

## ఓటిటి డేట్ లాక్ చేసుకున్న నాని 'హిట్ 3'!?



నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "హిట్ 3" కోసం అందరికీ తెలిసిందే. తెలుగు స్టేట్స్ నుంచి యూఎస్ మార్కెట్ వరకు హిట్ 3 భారీ వసూళ్లు సాధించింది. ఇక ఈ సినిమా థియేటర్స్ లో ఇప్పటికీ బాగానే కొనసాగుతుండగా ఫైనల్ గా ఈ సిని మా ఓటిటి రిలీజ్ కి బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం ఈ చిత్రం ఈ జూన్ 5 నుంచి స్ట్రీమింగ్ కి రానుందట.ఈ సినిమా పాన్ ఇండియా ఓటిటి హక్కులు దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. మరి ఇందులో అప్పుడు నుంచి రాను ందట. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది అలాగే అడివి శేష్, కార్తీలు సాలిడ్ క్యామియోస్ లో నటించారు. అలాగే నానినే ఈ చిత్రానికి నిర్మాణం కూడా వహించిన సంగతి తెలిసిందే.

# ఓటీటీలోకి వచ్చేసిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'

టాలీవుడ్ నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దాం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారిణి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి యొక్క పెద్ద కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు.అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది.ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు. అదే రోజు అతని తండ్రి కేసు యొక్క తీర్పు వెలువడుతుంది. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుండి బయటకు వస్తూనే వైజయంతిని అవమానకరంగా మాట్లాడుతారు. అన్యాయం ముందు చట్టం మరియు న్యాయం ఓడిపోవడం అర్జున్ కళ్లారా చూస్తాడు. తన కళ్ల ముందే తల్లిని అవమానిస్తుంటే అతను తట్టుకోలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే ఒక హంతకుడిని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలోని 41 మందిని నరికి చంపుతాడు.ఐపీఎస్ కావాల్సిన కొడుకు తన కళ్ల ముందే హంతకుడిగా మారడం చూసిన వైజయంతి దిగ్భ్రాంతికి



గురవుతుంది. గూండాగా మారిన కొడుకుతోనే యుద్ధానికి సిద్ధమవుతుంది. మరి విధి వేరు చేసిన ఈ తల్లి కొడుకులు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూండాగా మారి ఏమి సాధించాడు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలిన కథ.

## విడుదల తేదీ ప్రకటించిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు'



ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాలలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని జున్ 12 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. జూన్ 12న పవన్ కళ్యాణ్ మాస్ విశ్వరుపం చూడడానికి సిద్ధంగా ఉండడంటూ చిత్రబృందం ప్రకటించింది.

## హిట్ జోడీ మళ్లీ కలుస్తోంది.. షారుఖ్ ఖాన్ 'కింగ్'లో రాణీ ముఖర్జీ



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్, అందాల నటి రాణీ ముఖర్జీ మరోసారి వెండితెరపై కలిసి సందడి చేయనున్నారు. పఠాన్ సినిమాతో షారుఖ్‌కి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మరోసారి షారుఖ్‌తో కలిసి ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. కింగ్ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం మే 20 నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ ప్రాజెక్ట్‌లో షారుఖ్‌కి జోడిగా రాణీ ముఖర్జీ నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరూ కలిసి 'కుచ్ కుచ్ హోతా హై', 'కభీ ఖుషీ కభీ గమ్', 'కభీ అల్విదా నా కెహనా ' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పించారు. వీరిద్దరూ మళ్లీ కలిసి నటిస్తుండటంతో అభిమానులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఈ సినిమాలో రాణీ ముఖర్జీ షారుఖ్ ఖాన్ కుమార్తె సుహానా ఖాన్ తల్లి పాత్రను పోషించనున్నారు. ఈ పాత్ర సినిమా కథలో ఒక కీలకమైన మలుపు తిప్పుతుందని తెలుస్తోంది.'కింగ్' సినిమాలో షారుఖ్ ఖాన్ ఒక కిల్లర్ పాత్రలో కనిపించనుండగా, ప్రముఖ నటుడు అభిషేక్ బచ్చన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరితో పాటు దీపికా పదుకొనే, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, సుహానా ఖాన్, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ వంటి భారీ తారాగణం కూడా ఈ చిత్రంలో భాగం కానున్నారు. ముంబైలో మే 20 నుంచి ప్రారంభమయ్యే మొదటి షెడ్యూల్ అనంతరం, యూరప్‌లో ఒక భారీ అంతర్జాతీయ షెడ్యూల్‌ను కూడా ప్లాన్ చేస్తున్నారు. 'కింగ్' చిత్రం 2026 అక్టోబర్ మరియు డిసెంబర్ మధ్య విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌ను మళ్లీ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వరల్డ్ వైడ్ మొదటి వారం 'సింగిల్'కి సాలిడ్ వసూళ్లు!



మన టాలీవుడ్ కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు హీరోగా ఇవానా, కేతిక శర్మ హీరోయిన్ గా దర్శకుడు కార్తీక్ రాజు తెరకెక్కించిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రం "సింగిల్" కోసం తెలిసిందే.థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రం శ్రీవిష్ణు కెరీర్లోనే మరో భారీ హిట్ అయ్యి అదరగొట్టింది. మరి ఈ చిత్రం మొ దటి వారం రోజుల రన్ ని థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకో గా మరి ఈ వారం రోజుల్లో సాలిడ్ మార్క్ ఈ చిత్రం రీచ్ అయ్యినట్టుగా పి ఆర్ లెక్కలు చెబుతున్నాయి.దీనితో సింగిల్ చిత్రం కేవలం ఈ వారం లోనే 25 కోట్ల గ్రాస్ మార్క్ ని వరల్డ్ వైడ్ గా అందుకున్నట్టుగా తెలుస్తుంది. దీనితో దీనితో సింగిల్ సినిమా తన నుంచి సామజవరగమన తర్వాత మరో పెద్ద హిట్‌గానిలిచింది. ఇకఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్ కూడా కీలక పాత్ర పోషిం చగా వెన్నెల కిషోర్ సాలిడ్ కామెడీ పండించాడు. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా గీతా ఆర్ట్స్ సమర్పణలో సినిమా రిలీజ్ కి వచ్చింది.

## 'వార్ 2' నుంచి బిగ్ అప్డేట్ రాబోతోందా!?



బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ అలాగే మన టాలీవుడ్ నుంచి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లు హీరోలుగా దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "వార్ 2" పట్ల ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అంచనాలు ఎలా ఉన్నాయో అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం మొత్తం కంప్లీట్ అయ్యి అంతా అసలు ట్రీట్ కోసం ఎదురు చూస్తున్నారు.అయితే ఇప్పుడు వరకు ఎలాంటి ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా ఈ సినిమా నుంచి రాలేదు కానీ నేరుగా టీజర్ నే మేకర్స్ వదులుతారు అని టాక్ వచ్చింది. ఇక లేటెస్ట్ టాక్ ప్రకారం అయితే టీజర్ పై బిగ్ అప్డేట్ ఈ కొద్ది సమయంలోనే వచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా తెలుస్తు ంది. నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ వారు ఆ బిగ్ అప్డేట్ ఈ రెండు రోజు ల్లోనే ఇవ్వనున్నారట. ఇక దీనితో పాటుగా ఈ మే 20న తారక్ పుట్టినరోజు కానుకగా టీజర్ ని రిలీజ్ చేసే ఛాన్స్ ఉన్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.



## 'ది రాజా సాబ్' విషయంలో ఫ్యాన్స్ డిజప్పాయింట్మెంట్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్ అలాగే మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "ది రాజా సాబ్" కోసం తెలిసిందే. హారర్ కం రొమాంటిక్ ఎంటర్టైనర్ గా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా విషయంలో ఇపుడు ఫ్యాన్స్ మాత్రం ఒకింత డిజప్పాయింట్ గా ఉన్నారని చెప్పాలి. మరి ది రాజా సాబ్ నుంచి ఈ మే మధ్యలో అప్డేట్ ఉంటుంది అని స్వయంగా మారుతినే చెప్పారు.అయినప్పటికీ ఆ అప్డేట్ ఏంటి అనేది రాలేదు. దీనితో ఆ అప్డేట్ కోసం ఎదురు చూస్తున్న అభిమానులు ఒకింత డిజప్పాయింట్ అయ్యారు. గత కొంత కాలం నుంచి టీజర్ మరియు రిలీజ్ డేట్ కోసం కూడా చూస్తున్నారు. మరి వీటి అన్నింటిపై ఎప్పుడు క్లారిటీ వస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## 'పెద్ది' ఆల్బమ్ పై బుచ్చిబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రం "పెద్ది" కోసం అందరికీ తెలిసిందే. రూరల్ బ్యాక్ డ్రాప్ లో క్రికెట్ ప్రధాన అంశంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ కొంచెం ఆలస్యంగా మొదలైనా శరవేగంగా కంప్లీట్ అవుతుంది. అయితే పెద్ది ఫస్ట్ షాట్ అంటూ రిలీజ్ కి వచ్చిన గ్లింప్స్ భారీ రీచ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.మరి లేటెస్ట్ గా బుచ్చిబాబు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర అంశాలు తాను పంచుకున్నాడు. ఇలా పెద్ది ఆల్బమ్ పై కూడా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేయడం జరిగింది. ఈ సినిమాకి లెజెండరీ సంగీత దర్శకుడు ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రం కోసం రెహమాన్ ప్రతీ పాటకి కూడా తాను 20 నుంచి 30 ఆప్షన్స్ మాకు ఇచ్చేవారని అలాగే సినిమా బ్యాక్గ్రౌండ్ స్కోర్ కూడా వేరే లెవెల్లో ఉంటుంది అని బుచ్చిబాబు తెలిపాడు. మరి మొత్తానికి వీరు మాత్రం గట్టిగానే ప్లాన్ చేస్తున్నారని చెప్పాలి.